APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 240 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, జులై 31, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

## గర్భిణి వసతి గృహాలు అందుబాటులోకి రావాలి

## ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలు చురుకుగా పనిచేయాలి

## గిరిజన సంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమశాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేడ్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో ఉన్న పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రధాన్యత శాఖగా చూసిందని అధికారులు వెల్లడించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చెప్పారు. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై సీఎం సమీక్ష జరిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.



# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట

### గత ప్రభుత్వ కేసులపై విచారణ నిలిపివేత

**అమరావతి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో గ్రామ వార్డు సచివాలయ వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ కేసు పెట్టింది అయితే ఈ కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ తరఫు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. దీంతో విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోదైన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.



# నకిలీ హోలోగ్రామ్‌లతో మద్యం సరఫరా

## విజిలెన్స్ విచారణలో వెల్లడి

**అమరావతి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):** ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ నిర్వాకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం సరఫరా జరిగినట్టు అనుమానిస్తున్నారు. డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు మద్యం బాటిళ్లను తరలించినట్టు తెలుస్తోంది. ఏడాదికి 13.68 లక్షల మద్యం, బీరు బాటిళ్లకు హోలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలోనూ గోల్ మాల్ చేశారని విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. హోలో గ్రామ్ పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లకు వేసే హోలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్టు విచారణలో వెల్లడైంది. ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్లు లేకుండానే ఆయ కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి టెండర్లు ఇచ్చేసినట్టు విచారణలో తేటతెల్లమైంది. జీఎస్టీ లావాదేవీల సమాచారం, గతంలో చేసిన వ్యాపారం వివరాలు లేకుండానే టెండర్లు కట్టబెట్టేసినట్టు విచారణలో స్పష్టమైంది. హోలో గ్రామ్ టెండర్లకు సంబంధించిన కీలక సమాచారం గల్లంతైనట్టు విచారణలో వెల్లడించారు. టెండర్ల ఖరారు పక్రియలో సాంకేతిక కమిటీ నివేదికపై అధీకృత సంతకాలు లేనట్టు విజిలెన్సు అధికారులు గుర్తించారు. సాంకేతిక కమిటీ సమావేశం మినిట్స్ కూడా గల్లంతైనట్టు గుర్తించారు.

# వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ

### ప్రకృతి కూడా ఆశీర్వదిస్తోంది: మంత్రి నిమ్మల

**ఏలూరు,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని ప్రజలు ఎంత బాగా ఆశీర్వదించారో రాష్ట్రాన్ని కూడా ప్రకృతి అదే విధంగా దీవిస్తోందని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ఏపీలో జలకళ సంతరించుకుందని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నదులు, జలాశయాలు నిండుకుండలా మారాయని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..'భారీగా కురిసిన వర్షాల నేపథ్యంలో శ్రీశైలం డ్యాం ఐదు గేట్లు ఎత్తి 1.35లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నాం. నాగార్జునసాగర్ పూర్తి సామర్థ్యం 312క్యూసెక్కులకు గాను 140క్యూసెక్కుల నీరు డ్యాంలోకి చేరింది. రాయలసీమ ప్రాంతానికి తాగు, సాగునీరు అవసరాలు తీర్చే విధంగా పోతిరెడ్డి, వెలుగోడు, ఆల్మట్టి డ్యాంలు నిండాయి. హంద్రీనీవా, తుంగభద్రా నుంచి పెద్దఎత్తున వర్షపు నీరు జలాశయాలకు చేరుతోంది. హంద్రీనీవా ప్రాజెక్టు నిర్వాహక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారం రోజుల క్రితమే గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా వారు స్పందించలేదు. ఆ అధికారుల్లో గత వైసీపీ ప్రభుత్వ పాలన వాసన పోలేదు. వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.



# గంజాయి నిషేధం కోసం తీవ్ర కృషి

## ఏజెన్సీలో గంజాయి పంట మీద సీసీ కెమెరాలతో నిఘా

## గంజాయి నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

### గత ప్రభుత్వం హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



7

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



## సంపాదకీయం

## చిత్తశుద్ధితో హామీల అమలుకు

# కాంగ్రెస్ కృషి !

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది. పక్షం రోజుల్లో రెండు విడుతల రుణమాఫీ చేపట్టింది. అలాగే అసెంబ్లీలో ప్రజాస్వామ్యయుతంగా చర్చలు సాగుతున్నాయి. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏనాడూ చర్చ జరిగిన సందర్భం లేదు. ఎమ్మెల్యేలు మాట్లాడుతుండగానే మైక్ కట్ అయ్యేది. వారికి మాట్లాడే అవకాశం ఉండేది కాదు. నాలుగైదు రోజులు అసెంబ్లీ జరిపి మమ అనిపించేవారు. పద్దులను మమ అనిపించేవారు. మాట్లాడే వారికి ఛాన్స్ వచ్చేది కాదు. సస్పెండ్ చేసి బయటకు పంపేవారు. పూర్తిగా సభనుంచి బహిష్కరించి, ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులను చేసిన ఘనత కూడా బిఆర్ఎస్ ప్రభుతత్వం దక్కించుకుంది. కానీ ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్న తీరు చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయి. తప్పులు చేసి, అప్పులు చేసి, జనాలకు కుచ్చుటోపీ పెట్టిన నాటి బిఆర్ఎస్ నేతలు కూడా స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. ఏడు నెలల ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదంతా కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛగానే చూడాలి. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే రెండో విడత రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసింది. భారీ కార్యక్రమం ఏర్పాటు చేసి తమ లక్ష్యశుద్ధిని, చిత్తవుద్ధిని చాటుకుంది. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వాన్ని గాడిలో పెట్టుకుంటూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై శ్వేతపత్రాలను విడుదల చేస్తూ..హామీలను అమలు చేస్తూ సాగుతోంది. ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ తన ప్రధాన హామీలకు గ్యారెంటీ ఇస్తోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీలో లక్షన్నర రుణమాఫీని ఎట్టకేలకు మంగళవారం అమలు చేశారు. అలాగే 2లక్షల రుణాలను కూడా పంద్రాగస్ట్ లోగా పూర్తి చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటే కుమ్ములాటలు అన్న గత చరిత్రను కాలరాస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి సంక్షేమం తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలను మాఫీ చేసిన రెండు వారాల్లో లక్షన్నర హామీని కూడా మంగళవారం అమలు చేశారు. ఈ క్రమంలో రైతన్నల ఖాతాల్లో మాఫీ నగదు జమ కానుంది. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్మలకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం.కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమాఫీ హామీ సక్రమంగా నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురు దాడితో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అసెంబ్లీ వేదికగా వారు చేస్తున్న ప్రసంగాలే ఇందుకు నిదర్శనం. విద్యుత్ కొనుగోళ్లు, ఫోన్ ట్యాపింగ్, జిఎస్టీ స్కామ్ తదితర స్కామ్‌లు బయటపడుతున్నా నోరు మెదపకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలా ఎదురుదాడి చేసేందుకు అసంబ్లీలో అవకాశం కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీతదేనని చెప్పాలి. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా బిఆర్ఎస్ నేతలు పెట్టుకున్నారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. ఇప్పుడు 30వ తేదీన లక్షన్నర రుణమాఫీని అమలు చేశారు. రెండోదశ రుణమాఫీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకోకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్న వేళ బిఆర్ఎస్, బిజెపిలు సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. గత పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్ నేతలు, కేంద్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి నేతలు ఇక్కడ మాత్రం విర్శలు చేసి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారు. అదేపనిగా తప్పుడు ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. లేదు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా మంగళవారం సాయంత్రంలోపు రైతులరుణ ఖాతాల్లో రూ.లక్షన్నర వరకు డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి ప్రభుత్వం అడుగులు వేసింది. మొత్తం 31వేల కోట్ల రుమాఫీని పూర్త ఇచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని సూచనలు ఇచ్చారు. మొత్తంగా అసెంబ్లీలో ప్రజాస్వామ్యం నిలిచింది. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ అమలు జరిగింది. 500 కే సిలిండర్ ఇస్తున్నారు. 200కే విద్యుత్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా శ్రీకారం చుట్టారు. అవికూడా త్వరలోనే పట్టాలకు ఎక్కనున్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సిందే. అన్నింటికి మించి పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి బృందాన్ని అభినందించాల్సిందే.

# యూపిలో మరోమారు కులాల కుంపట్లు

### 2027 అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే కరత్తు
### పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా సమాజ్‌వాదీ వ్యూహం

**లక్నో,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**


లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో కులసమీకరణాలు బాగా ఉపయోగ పడ్డాయి. కులగణనతో పాటు, కుల సమీకరణ ఆధారంగా కాంగ్రెస్, సమాజా÷--÷--వాదీ పార్టీలు ప్రజల్లోకి వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. ఇప్పుడు ఇదే కుల సమీకరణాలతో రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇప్పటి ఉంచే పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ, కాంగ్రెస్ భావిస్తున్నాయి. ఈ క్రమంలో వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చిన బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిధ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31శాతం ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52శాతంఓట్లతో 43 సీట్లను గెలుపొందింది. ఇప్పుడు ఇదే సూత్రం ఆధారంగా కులగణన డిమాండ్‌ను కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఇది తమకు లాభిస్తుందన్న భావనలో ఉంది. పార్లమెంటులో కూడా అవకాశం వచ్చినప్పుడల్లా కులగణన అంశాన్ని లేవనెత్తుతోంది. ఈ క్రమంలో రానున్న రాజరీయాల్లో మరింతగా లబ్ది పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోడీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహోరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్ మరియు బహోరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత. ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని వెనుకబడిన తరగతులు, దళిత్, అల్ప సంఖ్యాక్ వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అధికార పీఠంపై పాగా వేయాలని అఖిలేశ్ యాదవ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను నియమించారు. నిజానికి ఈ బాధ్యతను తమ కుటుంబానికి చెందిన శివపాల్ యాదవ్ లేదా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఇంద్రజిత్ సరోజ్, రామ్ అచల్ రాజ్‌భర్ తూఫానీ సరోజ్ వంటి ఓబీసీ నేతల్లో ఒకరిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ అందరి ఊహలు, అంచనాలను తలకిందులు చేస్తూ అఖిలేశ్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. అప్పటి వరకు ఓబీసీల పేరుతో యాదవులకు మాత్రమే ప్రాధాన్యత దక్కగా, దళిత రాజకీయాల్లో 'జాతవ్' వర్గానికి చెందిన దళితులకు మాత్రమే ప్రాధాన్యత దక్కింది. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలితంగా ఈ రెండు వర్గాల్లో మిగతా సామాజికవర్గాలు కమలదళం వెంట నడిచాయి. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలించలేదు. యాదవులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారన్న ముద్రను చెరిపి వేయాలన్న సంకల్పంతో అఖిలేశ్ యాదవ్ తన కుటుంబానికి చెందిన 5 గురు యాదవులకు తప్ప మరెవరికీ టికెట్ ఇవ్వకుండా ఇతర ఓబీసీ వర్గాలకు టికెట్లు కేటాయించారు. ఫలితంగా కుర్మీ, కొయేరీ, నిషాద్ వంటి ఓబీసీ కులాలు ఈసారి సమాజ్‌వాదీ పక్షాన నిలిచాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న ఓబీసీలు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. అందుకే అన్ని పార్టీలు ఈ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ కులాల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే, బీజేపీ, దాని మిత్రపక్షాల ఓట్ల శాతం తగ్గుముఖం పట్టగా, ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి లబ్ది చేకూరింది. ఓబీసీ ఓట్లు జారిపోవడంతో యూపీలో బీజేపీ సీట్లు 2019తో పోలిస్తే 29 సీట్లు తగ్గాయి. ఈ సీట్ల సంఖ్యతో బీజేపీ మెజారిటీకి దూరంగా ఉండి మిత్రపక్షాల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మిగిల్చిన చేదు అనుభవం నుంచి తేరుకున్న కమలదళం 2027 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించింది. తన రాజకీయ సమీకరణాలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో జరిగే అన్ని నియామకాల్లోనూ ఓబీసీలకే పట్టం కడుతున్నారు. ఓబీసీలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ కింది స్థాయి నుంచి కసరత్తు ప్రారంభించింది. జూలై 29న లక్నోలో బీజేపీ ఓబీసీ విభాగం సమావేశం నిర్వహించింది. ఇందులో సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల నాటికి ఏర్పడిన రాజకీయ వాతావరణాన్ని 2027 వరకు కొనసాగించడమే కాకుండా 2024లో వచ్చిన ఓట్ల శాతాన్ని మరింత పెంచుకునేందుకు ఎస్పీ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా భావించే బ్రాహ్మణ వర్గాన్ని తమవైపు తిప్పుకోవడం కోసం మాతా ప్రసాద్ పాండేను శాసనసభా పక్ష నేతగా నియమించింది. యూపీలో దాదాపు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారు. వారిలో వీలైనంత ఓటుబ్యాంకును తమవైపు తిప్పుకోవాలని ఎస్పీ చూస్తోంది.

# జగన్ అక్రమాలపై ఉక్కుపాదం

### అవినీతిని వెలికితీసే ప్రయత్నాల్లో బాబు
### దర్యాప్తులతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు

**అమరావతి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. ఓ వైపు అవినీతిపై యుద్ధం చేస్తూనే..గత ప్రభుత్వ అరచకాలను బయటపెడుతూనే..అభివృద్ధిలో కీలక అడుగులు వేస్తోంది. అభివృద్ధి , సంక్షేమాన్ని కొనసాగిస్తూ..జగన్ అవినీతపై అంకుశం దింపుతోంది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటున జరిగిన అవినీతి జరిగిన అవినీతి, అక్రమాల దోపిడీలు.. అంతకుమించి అనేలా పెరిగిపోయాయని గుర్తించింది. జగన్ ప్రభుత్వంఅవినీతిలో కూరుకుపోయిన అంశాలపై దృష్టి సారించింది. అందుకు బాధ్యులెవరో తేల్చే పనిలో పడింది. చంద్రబాబు సర్కార్ దూకుడుగా ముందుకెళ్తుండటంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ప్రభుత్వం మారాక దస్త్రాల దగ్ధం ఘటనలు ఇందుకు నిదర్శనం. అక్రమాలు లేకుంటే దస్త్రాలను దహనం చేయాల్సిన పనిలేదు. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం.. నిజాలు నిగ్గ తేల్చేందుకు విచారణకు ఆదేశిస్తోంది. మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ.. మదనపల్లి దస్త్రాల దగ్ధంపై దర్యాప్తు.. టీడీఆర్ బాండ్లపైనా ఏసీబీ ఎంక్వైరీ.. రఘురామ కుట్ర ఫిర్యాదుపై విచారణ వేగవంతం.. ఇలా ఏపీలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం సంచలన నిర్ణయాలతో ముందుకెళ్తోంది. ఎక్కడ అవినీతి జరిగిందని అనుమానం వచ్చినా.. ఎవరు ఆరోపణలు చేసినా.. ఆఖరికి కుట్ర కోణం జరిగిందని అనుమానం ఉన్నా విచారణకు ఆదేశిస్తోంది. తప్పు చేసిన వారిని వదిలేదేలే అని హెచ్చరిస్తోంది.ప్రభుత్వం మారింది.. మంత్రులంతా రివ్యూలతో ఆఫీస్‌లకే పరిమితమయ్యారు. ఆ సమయంలో కృష్ణాజిల్లా యనమలకుదురు కట్టపై ప్రభుత్వ రికార్డులు తగలబెట్టిన ఘటన సంచలనం రేపింది. స్థానికులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కొంతమందిని పోలీసులకు అప్పగించారు. పీసీబీ, మైనింగ్ ఫైళ్లు కాలి బూడిదయ్యాయి. ఉన్నపళంగా కట్టపై ఎందుకిలా చేశారన్నది అంతుబట్టలేదు. యనమలకుదురు కట్టపై ఫైళ్ల దగ్ధం ఘటన మరువకముందే.. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంటలు చెలరేగాయి. రాత్రి పదకొండున్నర గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో కీలక కంప్యూటర్లు, దస్త్రాలన్నీ కాలిపోయాయి. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆర్డీవో హరి ప్రసాద్‌తో పాటు 37 మంది సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించారు. కాల్‌డేటాపైనా ఆరాతీశారు. చుక్కల భూములు, 22ఏ ల్యాండ్స్, రిజర్వాయర్లకు సంబంధించిన భూములు, అసైన్మెంట్ ల్యాండ్స్‌కి సంబంధించిన రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయా? లేదా? అన్నది తేల్చే పనిలో పడ్డారు. సెలవు రోజున ఎవరి ప్రమేయంతో.. ఎందుకిలా చేశారన్నది మిస్టరీగా మారింది. ఈ ఎపిసోడ్‌పై డీజీపీ, సీఐడీ చీఫ్‌తో సహా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో పాటు డీఎస్పీలు, సీఐలతో కేసు వివరాలపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గుంటూరులోని నగరం పాలెం పోలీసుల్ని ఆశ్రయించారు. గత ప్రభుత్వ హయాంలో రాజద్రోహం చట్టం కింద అరెస్టు చేసి వేధించారని ఆరోపించారాయన. మాజీ సీఎం జగన్‌తో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్‌కుమార్, మరికొందరు అధికారులపై ఫిర్యాదు చేశారు. 2021 మే 14న తనపై హత్యాయత్నం చేశారని.. రబ్బర్ బెల్ట్, లాఠీలతో కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రఘురామ నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు, భయభ్రాంతులకు గురిచేయడం లాంటి అంశాలకు సంబంధించి వేర్వేరు సెక్షన్లు పెట్టారు. వీటిలో బెయిల్‌బుల్, నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్లు కూడా ఉన్నాయి. సిఐడి అధికారులపైనే కేసులు నమోదు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. లోతైన విచారణ తరువాత ఈడీకి కూడా సిఫార్సు చేస్తామని.. అసెంబ్లీ వేదికగా ప్రకటించారు సీఎం చంద్రబాబు. మద్యం అక్రమాలపై అసెంబ్లీలో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మద్యం ధరలు పెంచి వచ్చిన వేలాది కోట్ల రూపాయాల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుతిన్నారని ఆరోపించారు. పేదవాడి బలహీనతను ఆసరగా చేసుకుని నాణ్యత లేని లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చారన్నారు. వాటిని విచ్చలవిడిగా విక్రయించి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని మండిపడ్డారు. మద్యం అక్రమాలపై సీఐడి విచారణలో ఏం తేలనుందన్నది ఆసక్తిగా మారింది. ఇదే అసెంబ్లీలోనే టీడీఆర్ బాండ్లపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో 2019 నుంచి 24 వరకూ 3306 టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని.. దీనిపై శాఖాపరమైన చర్యలు, ఏసీబీ విచారణకు ఆదేశించామన్నారు మంత్రి నారాయణ. తణుకు పురపాలక సంఘంలో 61 బాండ్లు జారీ చేశారు. టీడీపీ హాయాంలో 6000 గజాలకు మాత్రమే బాండ్లు ఇచ్చారని గుర్తు చేశారు టీడీపీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ. గతంలో సంవత్సర కాలంలోనే లక్ష, 48వేల 400 గజాలు వరకూ బాండ్లు ఇచ్చారన్నారు. జగనన్న కాలనీ పేరుతో 25 కోట్లకు బాండ్లు ఇష్యూ చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సూత్రధారి ఎవరో తేల్చుడంతో పాటు అధికారులపైనా చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**
**ఉరుకుంద ఈరన్న నరసింహస్వామి ఆలయ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**





**ఆదోని, జులై 30 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రముఖ దైవక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న నరసింహస్వామి శ్రావణమాస ఉత్సవాలకు వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అధికారులను ఆదేశించారు. ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా ఎస్పీ కౌతాళం మండలం, ఉరుకుందకు చేరుకున్నారు. భధ్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఉరుకుంద ఈరన్న స్వామివారిని దర్శించుకుని జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాలు ఆగష్ట 4వ తేది నుంచి ప్రారంభంకానునుండడంతో పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని భక్తుల దర్శనం క్యూ లైన్లు, బారీ కేడ్స్, పార్కింగ్ స్థలాలు ఏర్పాట్ల పై పరిశీలన చేశారు. అనంతరం మంచినీరు, స్నాన ఘాట్లు, ఆరోగ్య కేంద్రాలు, తదితర సౌకర్యాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెద్ద ఎత్తున భక్తాదులు నరసింహస్వామి దర్శనం కోసం వివిధ రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, నుంచి భక్తులు తరలివస్తుండడంతో భక్తుల అవసరం నిమిత్తం తగిన వసతులు కల్పించాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో వస్తువులు, పూజా సామాగ్రి, టెంకాయలు అధిక ధరలకు విక్ర యించే వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు పకడ్బందీగా ఏర్పాటు చేస్తూ పర్యవేక్షణ కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల సమాచారం, సహాయం, ఫిర్యాదుల కోసం ఓ నంబరును కేటాయించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఉత్సవం ప్రారంభమయ్యేనాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ శివనారాయణ స్వామి, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజ్ యాదవ్, కోసిగి సీఐ ప్రసాద్, కౌతాళం ఎస్సై నరేంద్రకుమార్ రెడ్డి మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విలయంలో..

## చూరల్‌మాలాకు పెద్ద దెబ్బ

**కూలిన వంతెనలు..దెబ్బతిన్న రోడ్లు**

**తిరువనంతపురం,జూలై30(పీపుల్స్ మోటివేషన్) :**

కేరళ రాష్ట్రం వయనాడ్ లో ఘోర ప్రమాదం సంభవించింది. భారీ వర్షాలకు మెప్పడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య గంటగంటకూ పెరుగుతోంది. మెప్పడి, ముందక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముందక్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారుజామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశించింది. వరద నీరు, బురదతో నిండిపోయాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీని వల్ల రెస్క్యూ ఆపరేషన్స్ నిలిచిపోయాయి. వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. 4 గంటల్లోనే మూడుసార్లు కొండచరియలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జ్‌లు కొట్టుకుపోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

# ఎవరు నీ వారు కారు, ఎవరు నీ తోడు రారు!!!





**జీవితంలో ఆఖరి ప్రయాణం ఎప్పుడూ ఒంటరి ప్రయాణమే**
**పుట్టినప్పుడు ఏమి తీసుకురాలేదు**
**పోయేటప్పుడు ఏమి తీసుకుపోము**

**పిఠాపురం, జూలై 30 (పీపుల్స్ మోటివేషన్):-**

పది మాసాలు మోశావు పిల్లలను బ్రతులంతా మోశావు బాధలను ఇన్ని మోసిన నిన్ను మోసే వాళ్ళు లేక వెళుతున్నావు ఈ జీవన తరంగాలలో ఆ దేవుని చదరంగంలో ఎవరికి ఎవరు సొంతము ఎంతవరకీ బంధము, కడుపుచించుకు పుట్టిందొకరు కాటికి నిన్ను మోసేదొకరు,తలకు కొరివి పెట్టేదొకరు ఆపై నీతో వచ్చేదెవరు ఆపై నీతో వచ్చేదెవరు పుట్టినప్పుడు ఏమి తీసుకురాము పోయేటప్పుడు ఏది తీసుకుపోము కానీ మధ్యలో ఈ కొన్నాళ్ళు ప్రయాణం ఈర్ష ద్వేషం ఉక్రోసం పగలు పట్టింపులు హత్యలు మానభంగాలు చేస్తూ మనిషి జీవితం సంతృప్తి చెందుతారు. ప్రతి ఒక్కరికి తెలుసు ఈ భూమ్మీద మన జీవితం కొన్ని రోజులు మాత్రమేనని అయినప్పటికీ అవి పట్టింపు లోకి రావు. మాటలు వేరు చేతలు వేరు ప్రస్తుతం సమాజం తీరు అదే. ఏది ఏమైనప్పటికీ సామాన్య మానవుల నుండి దేశ అధ్యక్షులు వరకు అందరికీ ఆఖరి మజిలీ తప్పదు నువ్వు ఇంట్లో ఉన్న బయట ఉన్న దాకున్నా ఈ ప్రయాణం మాత్రం నీకు తప్పదు!!!! ఇది జీవిత సత్యం ఎంతో మందిని చూశాం ప్రతి ఒక్కరికి భూమ్మీద నీ ప్రయాణం అవ్విన తర్వాత మరల వెళ్ళిపోవాల్సిందే చావు పుట్టుకలు మన చేతిలో లేవు అని ఒక కవి అన్నారు!!!!జీవితంలో 90 శాతం సమస్యలకు మనమే కారణం. ఎందుకంటే జీవితాన్ని సీరియస్‌గా తీసుకోకపోతే సమస్యలు వస్తాయి కానీ తీసుకుంటే రావడం ఏమిటి? తిన్నామా పడుకున్నామా తెల్లారిందా ఇదేనా జీవితానికి పరమార్థం ?ఏమిటి ఈ జీవితం ? ఎందుకీ వెంపర్లాట అని ఎప్పుడైనా అనిపించిందా? మళ్ళీ ఎలా సర్దిచెప్పుకున్నారు? జీవితాన్ని చేతులారా నాశనం చేసుకున్నవారికి ఇంక తిరిగి నిర్మించాలేము,జీవితమంతా ఏ కుటుంబం కోసం పాకులాడామో%ొా%ఏ స్నేహితులు కోసం గొడవలకు వెళ్ళామో%ొా%ఏ ఆస్తి కూడబెట్టడానికి పగలు రాత్రి నిద్ర మాని కడుపు కట్టుకుని కష్టపడ్డామో..ఆస్తుల కోసం అయినవాళ్ళను దూరం చేసుకున్నామో%ొా%.పక్క వాడి కోసం కనీస ఆలోచన లేకుండా ప్రతి క్షణం నేనూ నాది నా ఇల్లు నా కుటుంబం నా ఆస్తి నా జీవితం అనుకుని బ్రతికామో%ొా%అవేవీ మనతో చివరి వరకు రావు.ఆ ఆఖరి ప్రయాణం ఎప్పుడూ ఒంటరి ప్రయాణమే!!.మంది లేని ఒంటరి యాత్ర!!.

అపురూపంగా కట్టుకున్న ఇంటిలో ఎంత దర్జాగా తిరిగినా %ొా%విగత జీవిగా స్థానం మాత్రం ఇంటి వాకిట్లోనే!!. రూపాయి కాసంత బొట్టు పెట్టుకునే భార్య..దిక్కు తోచక చూసే వెర్రి చూపులతో ఆమె రూపురేఖలు మారిపోతాయి%ొా%మా వాడు..మా వాడు.. అని పొగిడిన నోళ్లే మౌనంగా రోదిస్తూ వీడ్కోలు పలుకుతాయి%ొా%జీవితంలో ఒక్కసారైనా దేవుడు ముందు దీపం వెలిగించకపోయినా తన తల దగ్గర ఓ దీపం వెలుగుతూ ఉంటుంది కన్నీరంటే తెలియని కన్న బిడ్డలు బోరున విలపిస్తారు%ొా%వారి బాధను చూడలేని అచేతన స్థితిలో ఉంటారు..భుజాలు మార్చుకుంటూ బంధు గణమంతా భారంగా కదులుతారు%ొా%దింపుడు కళ్ళెంలో తిరిగి వస్తారేమో అని ఆశగా పిలిచే చివరి పిలుపు చెవుల నుండి మెదడుకు చేరవు%ొా

%కట్టెలో కాలినా..మట్టిలో కలిసినా%ొా%ఒంటరిగానే ఎవరూ తోడు రారు.అదే మనిషిగా ప్రాణం లేకుండా చేసే చివరి మజిలీ!!.మనము జీవితమంతా ఎన్నో కష్ట నష్టాలు బాధలు పడి డబ్బు సంపాదిస్తాము.ఆ డబ్బు ఇంట్లోనే ఉంటుంది లేదా బాంకు లో ఉంటుంది. పశువులు పశువుల చావడిలో ఉంటాయి.జీవితాంతం కలసి ఉందామనుకున్న భార్య గృహ ద్వారం వరకు వచ్చి ఆగిపోతుంది. మిగిలిన స్నేహితులు, ఇతర జనులు స్మశానం వరకు వస్తారు.మన దేహము చితివరకు వస్తుంది. అంతా తమ పరిధి వరకు వచ్చి ఆగిపోతారు!!!కానీ మనలో ఉన్న జీవుడు లేదా జీవాత్మ మనము చేసిన కర్మలను అనుసరించి వెళుతుంది.అంటే మంచి కర్మలు చేస్తే ఉత్తమ లోకాలకు పోతుంది. లేకపోతే నరకానికి పోతుంది. అందుచేత మనము వేటికోసమైతే జీవన పోరాటము చేస్తామో అవేవీ మన వెంట రావు.మనము చేసిన పుణ్య పాపములు మాత్రమే మన వెంట వస్తాయి. కావున పుణ్య కర్మ లను చేస్తూ పాపకర్మలకు దూరంగా ఉండాలని పెద్దలు చెప్తుంటారు.చివరి మజిలీ అంటేహొమరణం. ఇది ఒక సహజమైన ప్రక్రియ. మనం దానికి భయపడకూడదు. మనం మన జీవితాన్ని సంతృప్తికరంగా జీవించాలి, తద్వారా మనం చివరి మజిలీకి మనకు ఎప్పుడైనా రావచ్చు. జీవితం అశాశ్వతమైనది%ొా%. మనం భూమి మీదకు ఒక ప్రయాణీకుడిగా వచ్చాం. మన ప్రయాణం ముగియగానే చప్పుడు లేకుండా వెళ్ళి పోతుంటాం. మనం ప్రతి క్షణాన్ని విలువైనదిగా భావించి జీవించాలి%ొా%. బుద్బుద ప్రాయమైన ఈ జీవితంలో అన్ని ఆశాశ్వతాలే అయినప్పుడు నీ చేతులలోని కాలాన్ని కాల్చేయకుండా సెకను సెకను ను ఆనందంగా, సంతోషంగా జీవించాలి. మనం మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి%ొా%. శారీరక మానసిక ఆరోగ్యాల పరిరక్షణ మనదే. వాటిని నిర్లక్షం చేయకుండా కాపాడుకోవడం మన బాధ్యత. ఆఖరి మజిలీ లో మనలను కాపాడలేరు%ొా%. ఏ డాక్టర్లు బ్రతికించలేరు. ఏ బిడ్డలు నీ వెంట రారు మహా అయితే స్మశానం వరకే.ప్రాణమున్నంత వరకే దేహం ఆ సెకను తరువాత శవం అంటారు%ొా.%హొహాస్పిటల్ కు తెసుకెళ్లిహొనాయననుహొబాగా చూడండి ఎంత డబ్బయినా ఫరవాలేదంటారు. ఆ మజిలీ తరువాత మాహొడెడ్ బాడీహొమాకిచ్చెయ్యండి అంటారు. మనం ఒంటరిగా వచ్చాం, ఒంటరిగానే వెళ్తాం%ొా%ఈ జీవితంలో ఎంత మందితోనైనా మనం సంబంధాలు కలిగి ఉండవచ్చు, కానీ చివరికి మనం మన స్వంత ప్రయాణంలో ఒంటరిగానే పోతాం.భౌతిక వస్తువులు ముఖ్యమైనవి కావు%ొా%హొమనం ఈ జీవితంలో ఎంత సంపదను సంపాదించినా, చివరికి పూచిక పుల్లనయినా మన వెంట తీసుకుపోలేము!!! ప్రేమ మరియు సంబంధాలు ముఖ్యమైనవి%ొా%హొమన జీవితంలో మనతో ముడిపడి ఉన్న ప్రజలతో మనం ఏర్పరచుకునే సంబంధాలు చివరికి మనకు మిగిలిపోయేవి.మనం జీవితాన్ని అర్థవంతంగా, సంపూర్ణంగా గడపడానికి ప్రయత్నించాలి%ొా%మనకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి మరియు మన జీవితాన్ని అర్థవంతంగా, సంపూర్ణంగా, ఆనందంగా గడపాలి.మనం మన చర్యలకు బాధ్యత వహించాలి%ొా.%హొమనం చేసే ప్రతి పనికి ఒక పరిణామం ఉంటుంది, మంచి పనికి మంచి ఫలితం, చెడు పనికి చెడు ఫలితం ఉంటుంది. అందువల్ల మనం జాగ్రత్తగా ఆలోచించి పనిచేయాలి. సర్వేజనా సుఖినోభవంతు!!!!.

# వయనాడ్ విలయంలో.. పెరుగుతున్న మృతులు

**70కి చేరిన మృతుల సంఖ్య.. మరితం పెరిగే ఛాన్స్**
**బాధితులకు సమీప ఆస్పత్రుల్లో చికిత్స**
**సహాయక చర్యలకు అడ్డంకిగా వర్షాలు**

**తిరువనంతపురం,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 70 దాటింది. రాష్ట్రంలో కేవలం 24 గంటల్లో 372 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ విలయంలో 63 మంది జలసమాధి అయ్యారు. సుమారు 100 మందిదాకా గాయపడ్డారు. వారు మెప్పడిలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు స్థానిక అధికారలు వెల్లడించారు. ఇక పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారంతా శిథిలాల కింది నుంచే తమ ఆత్మీయులకు ఫోన్ చేసి తమను కాపాడండి అంటూ విలపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను స్థానిక మీడియా టీవీల్లో ప్రసారం చేస్తోంది. మెప్పడి, ముందక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముందక్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారుజామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశించింది. వరద నీరు, బురదతో నిండిపోయాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణంగా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రెస్క్యూ ఆపరేషన్స్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక బృందం, జాతీయ విపత్తు స్పందన దళాలు, ఆర్మీ వర్షంలోనే సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. సుమారు 225 మంది సైనిక సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ 220 మందిని అధికారులు రక్షించి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. ముందక్కాయిలో ఉన్న ఓ మదరసాలో 150 మంది చిక్కుకున్నారు. 4 గంటల్లోనే మూడుసార్లు కొండచరియలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జ్‌లు కొట్టుకుపోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# కేసీ కెనాల్ భూములలో అక్రమ కట్టడాలు






- విషయం తెలిసి కూడా నిమ్మకు నీరెత్తిన అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న రైతులు,ప్రజలు

**చెన్నూరు, జులై 30 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు వద్ద గల కేసీ కెనాల్( ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న) భూములలో కొంతమంది వ్యక్తులు అక్కడ స్థలాలు కొనుగోలు చేసి పక్కనే ఉన్న కేసీ కెనాల్ కు సంబంధించిన విలువైన భూములను సర్వే నంబర్ 840-బి1,841-బి1 ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు, దీనికి సంబంధించి అనేకసార్లు కేసీ కెనాల్ కు సంబంధించిన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని వారు చర్చించుకుంటున్నారు, అలాగే అక్కడ భూమి కలిగిన కొంతమంది రైతులు తమ పొలాలలోకి వెళ్లేందుకు దారి లేకపోవడంతో వారు కేసీ కెనాల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, చెన్నూరుకు సంబంధించిన రైతు అంబవరం భాస్కర్ రెడ్డి కేసీ కెనాల్ అక్రమ కట్టడాల పైన కేసీ కెనాల్ ఏఈ జమాల్ వలికి ఈ విషయంపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, చూసి చూడనట్లు ఉండాలని ఏఈ తెలిపినట్లు రైతు భాస్కర్ రెడ్డి మండిపడుతున్నారు, తమ పొలానికి వెళ్లేందుకు దారి లేక సదరు అక్రమ కట్టడాలు కట్టిన వ్యక్తిని అడిగితే నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో నా ఇష్టం వచ్చినట్లు ఆక్రమించి కట్టుకుంటా, కేసీ కెనాల్ అధికారులకు లేని నొప్పి, నీకెందుకు అని అతనిపై దుర్భాషలాడినట్లు అమ్మవరం భాస్కర్ రెడ్డి విలేకరులకు తెలిపారు, పలుసార్లు ఈ విషయమై కేసీ కెనాల్ అధికారులకు తెలియజేసినప్పటికీ, వారు చూసి చూడనట్లు ఉండాలని భాస్కర్ రెడ్డికి సలహా ఇచ్చినట్లు భాస్కర్ రెడ్డి కేసీ కెనాల్ అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు, ఈ విషయమై ఆయన గ్రీవెన్స్ సెల్ ద్వారా కేసీ కెనాల్ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీనిపై సర్వే నిర్వహించాలని కోరినప్పటికీ కేసీ కెనాల్ అధికారులు కాలయాపన చేస్తున్నారని భాస్కర్ రెడ్డి ఆరోపించారు, ఈ విషయమై విలేకరులు కేసీ కెనాల్ ఏఈ జమాల్ వల్లిని వివరణ అడగగా ఆయన స్పందిస్తూ ఈ విషయమై తమకు ఫిర్యాదు అందడం వాస్తవమని దీనిపై సర్వే నిర్వహించాలని చెన్నూరు తాసిల్దార్ కు తెలపడం జరిగిందని ఆయన తెలిపారు, తమకు కేసి కెనాల్ కు సంబంధించిన పనులు ఉన్నందున ఆగస్టు 3 వ తేదీ శనివారం రోజున అక్రమ కట్టడాలను పరిశీలించడమే కాకుండా దీనిపై సమగ్ర విచారణ చేపడతామని కేసీ కెనాల్ కు సంబంధించిన భూ సర్వే నిర్వహించి తమ హద్దులను ఏర్పాటు చేయడమే కాకుండా అక్రమ కట్టడాల దారులపై చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు, ఏది ఏమైనాప్పటికీ కేసీ కెనాల్ కు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి సరిహద్దులు ఏర్పాటు చేసి, సంబంధిత అధికారులు వాటిని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అటు రైతులు ఇటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం
అండగా ఉంటామని సిఎం విజయ్‌కు హామీ

**న్యూఢిల్లీ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

కేరళలోని వయనాడ్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలకు మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడటంతో 70మంది వరకు మంది జలసమాధి అయ్యారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పనరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితి, అక్కడ సాగుతున్న సహాయకచర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కేంద్రం నుంచి అన్నివిధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది.

# చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి







సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరక్టర్ జనరల్ రాజేంద్ర చౌధురి
కర్నూలులోని సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కాలేజీలో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం
కళాశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

**కర్నూలు, జులై 29 (పీపుల్స్ మోటివేషన్):-**

చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్పబహుమతి అని, మొక్కలు నాటి సంరక్షించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరక్టర్ జనరల్ రాజేంద్ర చౌధురి తెలిపారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, కర్నూలు ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కాలేజీలో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్ర చౌధురి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కర్నూలు ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ హెడ్ డి. మురళి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం – ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచటంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ఆవశ్యకమన్న ప్రధానమంత్రి మాటలు అక్షర సత్యాలని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కులు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని తీసుకుని Plant4Mother హ్యాష్ ట్యాగ్ లను వినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. శాంత, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఆసక్తికరంగా.. తెలంగాణ రాజకీయాలు

అనూహ్యంగా ఎమ్మెల్యే బండ్ల యూ టర్న్
తిరిగి బిఆర్ఎస్‌లోకి వెళ్లిన గద్వాల ఎమ్మెల్యే

**హైదరాబాద్,జూలై30(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏకంగా 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా హస్తం పార్టీ అడుగులు వేస్తోందనే చర్చలు జోరుగా సాగాయి. బీఆర్ఎస్ చుట్టూ కాంగ్రెస్ మైండ్ గేమ్ నడుస్తోందని అనుకుంటున్న తరుణంలో గద్వాల ఎమ్మెల్యే యూ టర్న్ తీసుకున్నారు. తిరిగా ఆయన సొంతగూడు బిఆర్ఎస్‌లో చేరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్లే చేరి తిరిగి బిఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఇప్పుడు ఈ వ్యవహారం చూస్తుంటే కాంగ్రెస్‌లోకి వచ్చేవారికి పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదని, బిఆర్ఎస్‌లో ఉంటే రాజకీయంగా ప్రయోజనం ఉంటుందన్న భావన ఉంది. కాంగ్రెస్ నేతల కామెంట్స్ చూస్తుంటే అదే అనిపిస్తుంది. ఒకవైపు ఎమ్మెల్యేల జాయినింగ్స్‌తో బీఆర్ఎస్ఎల్పీ.. కాంగ్రెస్‌లో విలీనం ఖాయమని చెప్తూనే.. మరోవైపు.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తిగా మారుతోంది. బీఆర్ఎస్ విలీనంపై కోమటిరెడ్డి కామెంట్స్ వెనుక ఉన్న అర్థం ఏంటన్నది తెలియాలి. నిజానికి అంత ఆకాంగ్రెస్‌లో చేరుతారని అనుకున్నారు. కాంగ్రెస్ మైండ్ గేమ్ విమర్శలను బీఆర్ఎస్ ఎలా తిప్పికొట్టబోతోందన్నదీ ఆసక్తికరంగా మారింది. అయితే.. సరిగ్గా ఇలాంటి సమయంలోనే బీఆర్ఎస్ విలీనంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగినా మోదీ సర్కార్‌ను కేసీఆర్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనానికి చర్చలు జరుగుతున్నాయనేదానికి ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీలో విలీనానికి అడుగులు పడుతుండడంతోనే కేంద్రాన్ని కేసీఆర్ ఒక్క మాట అనడంలేదని ఆరోపించారు. వాస్తవానికి.. ఇప్పటికే 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా త్వరలోనే కాంగ్రెస్‌లో చేరతారని హస్తం పార్టీ నేతలు లీకులు ఇచ్చారు. దాంతో.. బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం ఖాయమనే సంకేతాలు వచ్చాయి. బీఆర్ఎస్ఎల్పీ విలీనంపైనే పెద్దయెత్తున చర్చలు సాగుతుండడగా.. బీఆర్ఎస్ పార్టీ విలీనంపైనా తమకు పక్కా సమాచారం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన కామెంట్స్ ఆసక్తిగా మారుతున్నాయి. అంటే.. ఈ లెక్కన.. బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం అయితే.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కాబోతుందా అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అటు.. కాంగ్రెస్ నేతల కామెంట్స్‌ను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంగ్రెస్ మైండ్‌గేమ్ విమర్శలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మొత్తంగా.. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం ఖాయమన్న కోమటిరెడ్డి కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అయితే అనూహ్యంగా బండ్ల వోనక్కి వెళ్లడంతో బిఆర్ఎస్ ఎత్తుకు పె ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. వెళ్లిన వారు తిరిగి వస్తారన్న ధీమాలో ఉన్నారు.

# కృష్ణమ్మ ఒడిలో సంగమేశ్వరాలయం

ఏటా వర్షాకాలంలో నీట మునగడం ఆనవాయితీ

**కర్నూలు,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**



పాండవులచే ప్రతిష్టించినట్లు ప్రచారం జరుగుతున్న సప్త నదుల సంగమేశ్వర స్వామి జలాదివాసం అయ్యారు. ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి వరద నీరు పోటెత్తుతోంది. సుమారు రెండు లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో సంగమేశ్వరం వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. దీంతో నీటి మట్టం పెరగడంతో సంఘమేశ్వరాలయం లోని వేపదారు శివలింగమును కృష్ణా జలాలు తాకాయి . కర్నూలు జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని లలితా సంగమేశ్వరుడు కృష్ణమ్మ ఒడికి చేరుకున్నాడు. సంగమేశ్వరాలయం గత ఏడాది డిసెంబర్ 11వ తేదీ శ్రీశైల జలాశయం కృష్ణా జలాల్లో నుండి బయటపడింది. తిరిగి ఇప్పుడు జులై 23వ తేదీ ఆలయం ప్రాంగణంలో నీళ్లు వచ్చి స్వామి గర్భలయంలోకి ప్రవేశించాయి. దాదాపు 258 రోజులు పాటు భక్తులకు దర్శనమించిన వేపదారు శివలింగాన్ని కృష్ణ జలాలు తాకాయి. గంగమ్మకు చీర సారే సమర్పించి గర్భాలయంలోని వేపదారు శివలింగం కు ఈ సంవత్సరానికి చివరి పూజలు నిర్వహించిన ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ప్రధాన అర్చకులు. గత సంవత్సరం జూలై 30వ తేదీ గర్భాలయంలోకి నీళ్లు రాగా డిశంబరు 11వ తేదీ ఆలయం బయటపడి భక్తులకు దర్శనమిచ్చిన సంగమేశ్వరుడు. డిసెంబర్ 11 నుండి నేటి వరకు దాదాపు 258 రోజులు పాటు భక్తుల పూజల అందుకున్నారు సప్త నదుల సంగమేశ్వరుడు. ప్రతి సంవత్సరం ఎనిమిది నెలలు నీళ్లల్లో ఉండి నాలుగు నెలలు మాత్రమే బయటపడే ఆలయం ఈసారి 8 నెలలు బయట ఉండడం విశేషం. మళ్ళీ స్వామి వారి దర్శనం ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 840 అడుగుల నీటిమట్టం ఉండగా ఈ నీటిమట్టం 85క్ష అడుగులకు చేరుకుంటే సంఘమేశ్వర ఆలయం పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి వెళ్లనుంది. మళ్లీ స్వామి అమ్మవార్ల దర్శనం కలగాలంటే 8 నెలలు వేచిచూడాలి భక్తులు. సంగమేశ్వరాలయం ఆలయం విశేషం ఏమిటంటే.. ఈ ఆలయం ఎక్కువ రోజులు శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో మునిగివుంటుంది. మరో విషయం ఏమిటంటే వేల సంవత్సరాల క్రితం సంగమేశ్వరాలయంలో ప్రతిష్టించిన వేపలింగంను భీముడు ప్రతిస్టించాడని పురాణాలు చెబుతున్నాయి. వేపదారు శివలింగం ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం భక్తులను ఆశ్చర్యచకితులను చేస్తోంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం

**కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధింపు**

**న్యూఢిల్లీ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రీటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయ స్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

# బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు

**కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఇలాగే ప్రస్తావించారు**
**అయినంత మాత్రాన విస్మరించినట్లు కాదు: నిర్మలాసీతారామన్**

**న్యూఢిల్లీ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్ పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు. గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడించారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రా,కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల పేర్లను ప్రస్తావిస్తూ , ఆయా రాష్ట్రాల కొనసాగుతున్న పనులు, కేటాయింపులను ఉదాహరించారు.

# కదులుతున్న బస్సులో యువతిపై అత్యాచారం

**ఫిర్యాదుతో ఒకరి అరెస్ట్...మరొకరి కోసం గాలింపు**

**హైదరాబాద్,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం ఘటన సంచలనం రేపింది. తెలంగాణలోని నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ స్లీపర్ బస్సులో మహిళపై అఘాయిత్యం జరిగింది. నోట్లో గుడ్డలు కుక్కి డ్రైవర్ తనపై అత్యాచారం చేశాడని అర్ధరాత్రి ఒంటి గంటకు డయల్ 100 ద్వారా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఓయూ పీఎస్ సమీపంలో బస్సును ఆపి సీజ్ చేశారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు ఉండగా ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో డ్రైవర్ కృష్ణ (ప్రధాన నిందితుడి) కోసం గాలిస్తున్నట్లు సీఐ రాజేందర్ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ ఎన్.రాజేందర్ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర షాక్‌కు గురైన బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు.

# వయనాడ్‌లో రంగంలోకి ఆర్మీ









**ఆర్మీ హెలికాప్టర్లతో సాయం**
**కొనసాగుతున్న వరదతో సహాయక చర్యలకు ఆటంకం**

**తిరువనంతపురం,జూలై30(పీపుల్స్ మోటివేషన్) :**

వర్షాలతో కేరళలో కొండ చరియలు విరిగి పడుతూనే ఉన్నాయి. వయనాడులో పరిస్థితి దయనీయంగా మారింది. సహాయక చర్యల కోసం ఆర్మీ రంగంలోకి దిగింది. ఇంతలో భారత వాతావరణ శాఖ మరో షాకింగ్ న్యూస్ ఇచ్చింది. వయనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ కూడా జారీచేసింది. వయనాడు జిల్లా మెప్పాడిలో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడి వరద ప్రవహం ఏరులై పారింది. సహాయక చర్యలు కొనసాగుతోన్న వేళ.. ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. కోజికోడ్, మలప్పురం, కాసర్ గఢ్ జిల్లాలతోపాటు వయనాడుకు రెడ్ అలర్ట్ జారీచేసింది. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్, పలక్కాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇష్యూ చేసింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఐదారు గ్రామాల్లో వరద నీరు పోటెత్తింది. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేసింది. చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. మహా వృక్షాలు కూడా నెలకొరిగాయి. మెప్పాడిలోని ముండక్కై, చూర్మాల, అట్టమాల, నూల్‌పుజా గ్రామాల పరిస్థితి దారుణంగా మారింది. నిన్నటి వరకు ఆ గ్రామాలు అందంగా ఉండేవి. మంగళవారం ఉదయం నుంచి వాటి రూపు రేఖలు మారిపోయాయి. వరద నీటితో ఇప్పటి వరకు 54 మంది వరకు చనిపోయారు. వివిధ ఆస్పత్రుల నుంచి 24 మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. 70 మందికి పైగా గాయపడ్డారు. వారికి మెరుగైన వైద్యం అందజేస్తున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి వీణ జార్జ్ ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యారు. నౌకాదళ సిబ్బంది కూడా పాల్గొంటారని వివరించారు. వయనాడులో కొండచరియల బీభత్సం సృష్టించడంతో ఆర్మీ 225 మంది సిబ్బందిని పంపించింది. వీరిలో వైద్య సిబ్బంది కూడా ఉన్నారు. ఎయిర్ ఫోర్స్‌కు చెంది ఎంఐ-17, ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల సేవలను వినియోగిస్తున్నారు. కొండచరియల విరిగిపడటంతో మలప్పురంలోని నీలంబర్ ప్రాంతానికి వెళ్లే వంతెన కొట్టుకొని పోయింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో పరిస్థితి భీతావాహంగా మారింది. మెప్పాడిలో గల పలు ప్రాంతాల్లో కొండచరియలు నేరుగా ఇళ్లపై పడ్డాయి. 63మంది మరణించగా వీరిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేరళ ప్రభుత్వం ఆర్మీ సాయం కావాలని కోరింది. దాంతో భారత ఆర్మీ రంగంలోకి దిగింది. కొండచరియలు విరిగిపడటంతో మండక్కై, చూరల్‌మాల, అట్టమాల, నూల్పూజ గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. వయనాడులో కొండచరియలు విరిగిపడటంతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందజేస్తామని ప్రకటించారు. వయనాడు అంశంపై కేంద్ర మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారు. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని తెలుసుకున్నారు. బీజేపీ కార్యకర్తలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ప్రధాని మోదీ సూచించారు. కొండచరియలు విరిగిపడి చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతులకు రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50 వేల పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు.

# ప్రేమ పేరుతో అత్యాచారం

**వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన యువతికి హైదరాబాద్‌లో ఉంటున్న స్వామి అనే వ్యక్తితో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య చనువు పెరగడంతో ఆస్ట్రేలియా వెళ్తున్నట్లు నమ్మించిన స్వామి.. ఆమెను హైదరాబాద్‌కు రప్పించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తనను పెళ్లి చేసుకోవాలని యువతి అడగడంతో ఆస్ట్రేలియా వెళ్లేందుకు ప్రయత్నించగా.. అతడి ప్రవర్తన పట్ల అనుమానం వచ్చిన యువతి పోలీసులను ఆశ్రయించింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు.

# సరయూనదిలో పడి యువతి మృతి

**జనగామకు చెందిన తేజస్వినిగా గుర్తింపు**

**జనగామ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

అయోధ్యలోని సరయూ నదిలో జనగామకు చెందిన యువతి గల్లంతయ్యింది. కేంద్రానికి చెందిన తాళ్లపల్లి నాగరాజు, అతని సోదరుడి కుటుంబానికి చెందిన 15 మంది రెండురోజుల కిందట అయోధ్యకు వెళ్లింది. రామ మందిరంతో సహా స్థానిక ఆలయాలను సందర్శించారు. సోమవారం ఉదయం 8 గంటలకు నదీ స్నానం చేసేందుకు సరయూ నదిలో లక్ష్మణ్ ఘాట్‌కు వెళ్లారు. అయితే, భారీ వర్షాల నేపథ్యంలో పై నుంచి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్‌పై వరకు వరద ఉప్పొంగింది. దాంతో ఒక్కసారిగా ఐదుగురు నీటిలోపడిపోయారు. ఇందులో నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఇందులో తేజస్విని అనే యువతి మాత్రం వరద నీటిలో కొట్టుకుపోయింది. ఇప్పటి వరకు బాలిక ఆచూకీ దొరకలేదని కుటుంబీకులు వాపోయారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా.. యూపీ అధికారులతో మాట్లాడినా ఫలితం లేకుండాపోయింది. బాలిక ఆచూకీ కోసం కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాలిక జాడ కోసం లక్ష్మణ్ ఘాట్ వద్దే పడిగాపులు పడుతున్నారు. తేజస్విని స్థానిక ఏబీవీ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది.

# అగ్నిపథ్‌తో ఆర్మీలో చేరలేకపోతున్నారు

**బడ్జెట్ చర్చలో అఖిలేశ్ విమర్శలు**

**న్యూఢిల్లీ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చలో భాగంగా అగ్నిపథ్ పై తీవ్ర చర్చ జరిగింది. దీనిపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ , మాజీ కేంద్రమంత్రి, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. అఖిలేశ్ మాట్లాడుతూ మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన వ్యాఖ్యలపై స్పందించిన అనురాగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని ప్రస్తావిస్తూ.. అఖిలేశ్ తీవ్ర విమర్శలు చేశారు. 'దేశం కోసం ఆర్మీలో చేరాలనుకునే ఏ ఒక్కరూ దీన్ని అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. అయితే.. ఇది మంచి పథకం కాదని కేంద్రానికీ తెలుసు.. అందుకే అగ్నివీరులకు ఉద్యోగ కోటా ఇవ్వాలని భాజపా పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తోంది' అని విమర్శించారు. అఖిలేశ్ వ్యాఖ్యలకు భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. 'దేశ తొలి పరమవీర చక్ర అవార్డు గ్రహీత, మేజర్ సోమనాథ్ శర్మ జన్మభూమి హిమాచల్ ప్రదేశ్ నుంచే నేనూ వచ్చాను. కార్గిల్ యుద్ధంలో అమరులైన అనేకమంది ఈ రాష్ట్రానికి చెందిన వారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 'వన్ ర్యాంక్.. వన్ పెన్షన్' డిమాండ్‌ను నెరవేర్చింది మోదీ సర్కార్. అగ్నివీరులకు ఉపాధికి 100 శాతం హామీ ఉంటుంది' అని పేర్కొన్నారు.

# తెలంగాణ సంస్కృతి బోనాలు: పోచారం

**కామారెడ్డి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే సంబరాలే బోనాల పండగ అని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం పేర్కొన్నారు. బీర్కూర్‌లో నిర్వహించిన బోనాల పండగ సంబరాలకు మంగళవారం వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరిద్దరు బోనం ఎత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్, తాశీరామ్, శశికాంత్, గంగారం, చందు, అవారి గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక



# స్టేషనరీ వాచ్‌మెన్ సమయస్ఫూర్తి

**రైలును ఆపడంతో వందలాదిమందికి తప్పిన ముప్పు**
**కేరళలో ట్రాక్‌లపై వరదలా నీటి ప్రవాహం**

**తిరువనంతపురం,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

వరద నీరు పచ్చని ప్రాంతాలను నాశనం చేసింది. పల్లథోల్ నగర్ - వడకంచెరి మధ్య వరద కారణంగా చాలా రైళ్లు రద్దు చేయబడ్డాయి. వీటిలో రైలు నంబర్ 16305 ఎర్నాకులం-కన్నూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను త్రిసూర్‌లో నిలిపివేశారు. రైలు నెం. 16791 తిరునెల్వేలి-పాలక్కాడ్ పాలరువి ఎక్స్‌ప్రెస్‌ను అలువా వద్ద నిలిపివేశారు. రైలు నెం. 16302 తిరువనంతపురం-షోరనూర్ వేనాడ్ ఎక్స్‌ప్రెస్‌ను చాలకుడి వద్ద నిలిపివేశారు. ట్రాక్ నీటితో నిండి ఉంది. ఈ క్రమంలో కేరళ వరదలకు సంబంధించిన ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. రైల్వే ట్రాక్ పై వరద నీరు పొంగిపొర్లుతోంది. అంతేకాదు.. ఆ రైల్వే ట్రాక్‌ను ముంచెత్తేందుకు వరద నీరు వేగంగా పారుతోంది. ఆ సమయంలో రైలు ఆ పట్టాల పైకి వచ్చి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. ఒక స్టేషనరీ వాచ్‌మెన్ అలర్ట్ అయి రైలును ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రైన్ నంబర్.16526 అదే సమయంలో ట్రాక్ మీదకు వస్తుండగా స్టేషనరీ వాచ్‌మెన్ రైలును ఆపాడు. దీంతో రైలు ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. కేరళలో వరదల కారణంగా వరద నీరు పట్టాల పైకి చేరడంతో రైల్వే శాఖ నాలుగు రైళ్లను రద్దు చేసింది. 12 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. కేరళలోని వాయనాడ్ జిల్లాలోని మెప్పాడి సమీపంలోని కొండ ప్రాంతాలలో మంగళవారం ఉదయం సంభవించిన భారీ కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు వందమంది వరకు మరణించారు, చాలా మంది గాయపడ్డారు. ఇది కాకుండా వందలాది మంది ప్రజలు చిక్కుకుపోయారని, వారిని సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లడానికి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆ ప్రాంతంలో ఎక్కడ చూసినా వరదనీరు కనిపిస్తుంది. విధ్వంసం కళ్లకు కట్టినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ ప్రభుత్వం మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో అధికారిక సంతాప దినాలు ప్రకటించింది. ఈ ఘటన పై కాంగ్రెస్ నేత కే సురేష్ స్పందించారు. వయనాడ్ కొండచరియలు విరిగిపడటం చాలా దిగ్భ్రాంతికరమైన సంఘటన అన్నారు. ఈ ఘటనలో చాలా మంది మరణించారు. వంతెన కూలిపోయి నీరు ప్రవహిస్తోంది. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయింది. కేరళ ప్రభుత్వం సహాయక చర్యలు ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం, వైమానిక దళం, ఎన్‌డిఆర్‌ఎఫ్ అన్నీ అక్కడికి చేరుకున్నాయి. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. మలప్పురంలోని నిలంబూర్ ప్రాంతంలో ప్రవహించే చలియార్ నదిలో చాలా మంది గల్లంతయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా ముండక్కైలో అనేక ఇళ్లు, దుకాణాలు, వాహనాలు శిథిలాల కింద కూరుకుపోయాయి. ఘటనా స్థలానికి వెళ్లే వంతెన కొట్టుకుపోవడంతో రక్షించడంలో ఇబ్బంది ఏర్పడింది. తాత్కాలిక వంతెనలు నిర్మించేందుకు, హెలికాప్టర్ ద్వారా ప్రజలను తరలించేందుకు, విపత్తు జరిగిన ప్రాంతంలో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సైన్యం సహాయం తీసుకుంటామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ హామీ ఇచ్చారు. వైమానిక దళానికి చెందిన రెండు హెలికాప్టర్లు కూడా ఇప్పటికే అక్కడికే చేరుకున్నాయి. అయితే వర్షం కారణంగా ల్యాండింగ్ చేయడంలో ఇబ్బంది ఏర్పడింది. సంఘటనా స్థలానికి అదనపు ఎన్‌డిఆర్‌ఎఫ్‌ని కూడా పంపించారు. రెస్క్యూ ఆపరేషన్ కోసం ఆర్మీని కూడా రంగంలోకి దించారు. 225 మంది సైనికులతో సహా నాలుగు సైనిక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. గాయపడిన వారికి సహాయం చేయడానికి వైద్య సిబ్బందిని కూడా ఆర్మీ యూనిట్లలో చేర్చారు. కొండచరియలు విరిగిపడటం వల్ల గ్రామాల్లో పెద్ద ఎత్తున విధ్వంసం చోటు చేసుకుంది. ముండక్కై, చురల్‌మల, అత్తమాల, నూల్‌పూజ గ్రామాల చిత్రం రూపురేఖలు మారి ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వరద నీటిలో కొట్టుకుపోయిన వాహనాలు చాలా చోట్ల చెట్ల కొమ్మల్లో కూరుకుపోయి అక్కడక్కడా నీట మునిగాయి. ఉప్పొంగిన నదులు తమ పంథాను మార్చుకుని నివాస ప్రాంతాల్లోకి ప్రవహిస్తూ మరింత విధ్వంసం సృష్టిస్తున్నాయి. కొండలపై నుంచి పెద్దపెద్ద రాళ్లు దొర్లడం రెస్క్యూ సిబ్బందికి అడ్డంకులు సృష్టిస్తోంది. సహాయక చర్యల్లో నిమగ్నమైన ప్రజలు భారీ వర్షం మధ్య మృతదేహాలను, గాయపడిన వారిని అంబులెన్స్‌ల్లో తీసుకువెళ్లడం కనిపించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనల కారణంగా పెద్ద ఎత్తున చెట్లు నేలకొరిగాయి.

# ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే ఇసుక రవాణా





**- జాయింట్ కలెక్టర్ నిధి మీనా**

**విజయవాడ,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని వాహనదారులు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు రవాణా చేసి ఇసుకను రవాణా చేసి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలన్న ఆశయంతో భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు. ఇసుక రవాణా రేట్ల నిర్ధారణ పై ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లతో జాయింట్ కలెక్టర్ నిధి మీనా మంగళవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరం నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కీసర, మొగలూరు, అల్లూరుపాడు, కొడవటికల్లు, మగాల్లు, అనుమంచిపల్లి తదితర ఆరు డిపోల ద్వారా ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేసే ఉచిత ఇసుక విధానానికి తోడ్పాటునందిస్తూ ప్రభుత్వం నిర్దేశిరచిన రేట్లకు ప్రజలకు ఇసుకను రవాణా చేసేందుకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలిపారు. ఇసుక రవాణాకు సంబంధించి వాహనదారులు మైలేజి, డీజిల్, టోల్ గేట్స్, ఇతర అన్ని ఖర్చులతో కలిపి ట్రాక్టర్ ద్వారా ఒక యూనిట్ ఇసుకను రవాణా చేసేందుకు పది కిలోమీటర్లలోపు 800 రూ., పది కిలోమీటర్ల నుండి 20 కిలోమీటర్లు రూ. 1500, 20 కిలోమీటర్ల పై బడిన ప్రతి కిలోమీటరుకు టన్నుకు 50 రూపాయలు వసులు చేయాలన్నారు. 6 టైర్స్ లారీ ద్వారా రెండు యూనిట్ల ఇసుకను పది కిలోమీటర్ల లోపు 1500 రూపాయలు, పది కిలోమీటర్ల నుండి 20 కిలోమీటర్ల లోపు 2300 రూ. 20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 80 రూపాయలు వసూలు చేయాలన్నారు. 10 టైర్స్ లారీ ద్వారా 4 యూనిట్లు ఇసుకను సరఫరా చేసేందుకు పది కిలోమీటర్ల లోపు రూ. 2000, పది నుండి 20 కిలోమీటర్ల లోపు రూ. 3000, 20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 100 రూపాయలు చేయాలని, 12 టైర్స్ వాహనం ద్వారా 5 యూనిట్లు ఇసుక రవాణకు 10 కిలోమీటర్ల లోపు రూ. 2500, పది కిలోమీటర్లు దాటి 20 కిలోమీటర్ల లోపు 3600 రూపాయలు 20 కిలోమీటర్లు పైబడిన ప్రతి కిలోమీటరుకు టన్నుకు 110 రూపాయలు చొప్పున రవాణా చార్జీల కింద వాహన దారులు వసూలు చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు ఇసుక రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన రేట్లకు విరుద్ధంగా అధిక రేట్లు వసూలుచేసే వాహనదారులపై రవాణా శాఖ అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. మావేశంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎం. పురేంద్ర, మైన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ది. కృష్ణా సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, విజయవాడ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు, విజయవాడ అర్బన్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటేశ్వరావు, భూగర్భ గనులు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో భూమాయ

**నేతల కబ్జాలో లక్షన్నర ఎకరాల భూమి**
**మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపణ**

**అమరావతి,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో వైసీపీ పాలనలో పెద్దఎత్తున భూదోపిడీ జరిగిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. లక్షన్నర ఎకరాల భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని విమర్శించారు. దేవాలయ, మఠం, ప్రభుత్వ భూముల దోపిడీ జరిగిందని మండిపడ్డారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం 14 మండలాల్లో భూ అక్రమాలకు పాల్పడిందన్నారు. వైసీపీ నేతలు భూ అక్రమాల పై ప్రభుత్వం సీరియస్ గా స్పందించిందని చెప్పారు. మంగళవారం నాడు మంత్రి రాం ప్రసాద్ రెడ్డి సచివాలయంలో తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణ కు ఆదేశించారని తెలిపారు. పెద్ద ఎత్తున 22ఏ భూముల రికార్డులు మదనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ధ్వసం చేశారని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలు బయటపడతాయని రికార్డ్స్ కాల్చివేశారని చెప్పారు. అనేకమంది అధికారులు ఈ కుట్ర వెనుక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోసం పనిచేశారన్నారు. ఆ అధికారులే భూ రికార్డుల కాల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డులను కాల్చివేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు. అనేకమంది బాధితులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ భూ దోపిడీ పైన ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. ప్రజలను బయపెట్టి పెద్దిరెడ్డి పెద్దఎత్తున దోపిడీ చేశారన్నారు. రూ.40 వేల కోట్లు భూ అక్రమాలు గత ప్రభుత్వం హయాంలో జరిగాయని స్పష్టం చేశారు. భద్రత కోసం కూడా పెద్దిరెడ్డి కుటుంబం చిల్లర రాజకీయాలు చేస్తుందని ధ్వజమెత్తారు. కావాలనే దాడుల సృష్టించుకొని , పోలీసుల వైఫ్యలం పేరుతో డ్రామా ఆడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. పరదల ముఖ్యమంత్రి పాలన పోయి.. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని ఉద్ఘాటించారు. 60 రోజులు నుంచి రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గడిచిన ఐదేళ్లు గా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. మదనపల్లి ఘటన పై జగన్మోహన్ రెడ్డి చర్చకు ఎక్కడకు వచ్చిన తాము సిద్ధంగా ఉన్నాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం నాయకులకు గన్ మాన్‌లను తొలగించారని గుర్తుచేశారు. ఆగస్టు 15వ తేదీన అన్న క్యాంటీన్‌లు ప్రారంభిస్తామని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# గంజాయి నిషేధం కోసం తీవ్ర కృషి

**ఏజెన్సీలో గంజాయి పంట మీద సీసీ కెమెరాలతో నిఘా**
**గంజాయి నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు**
**గత ప్రభుత్వ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం**
**హోమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**





**విశాఖపట్నం,జూలై30(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. గంజాయి నివారణ, పోలీస్ సంక్షేమం మీద సమీక్ష నిర్వహించామని తెలిపారు. పోలీసు విభాగం ఇన్వెస్టిగేషన్ టూల్ లేవని చెప్పారు. ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉందని తెలిపారు. ఈ ఐదు జిల్లాలో గంజాయి నియంత్రణకు కృషి చేస్తున్నామని వివరించారు. ఏజెన్సీలో గంజాయి పంట మీద సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని అన్నారు. గంజాయి నివారణపై మంత్రివర్గ ఉప సంఘం నియమించినట్లు గుర్తుచేశారు. హోం మంత్రి, విద్యా శాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రితో కలిసి ఈ ఉపసంఘం పనిచేస్తోందని వివరించారు. గంజాయి వివరాలు ఇస్తే వారికి బహుమతి ఇస్తామని ప్రకటించారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి అనిత వెల్లడించారు. విశాఖపట్నం నుంచి అన్ని జిల్లా ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో మహీంద్రా వాహన తయారీ సంస్థ పోలీసులను బ్లాక్‌లో పెట్టిందని గుర్తుచేశారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో సరెండర్ సెలవులు ఇవ్వకుండా చేశారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో సరెండర్ లివులు నిధులిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం నాడు విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో చివరికి పోలీసుల భద్రత కోసం పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం ఏపీనే అని చెప్పారు. వైసీపీ హయాంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టం లేక, కట్టడం మానేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో సోషల్ మీడియా మీద దృష్టి పెడతామని మంత్రి అనిత పేర్కొన్నారు. మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం అమలు అవుతోందని స్పష్టం చేశారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలను గుర్తించి వాటి మీద పోలీసు దృష్టి పెట్టామని చెప్పారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు పోలీసు శాఖ వద్ద లేవని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో అధునాతన పరికరాలు, వాహనాల నిర్వహణ సరిగా లేదని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థ మళ్లీ పటిష్టంగా పని చేయాలని మంత్రి అనిత సూచించారు. సోషల్ మీడియాలో కొంతమంది హోంశాఖపై, వ్యక్తిగతంగా తనపై బురద జలుతున్నారని విమర్శించారు. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తమ ప్రభుత్వం వచ్చాక పోలీసు శాఖ పని తీరు మీద, వైసీపీ ప్రభుత్వ విఫల విధానాలపై త్వరలోనే పూర్తి సమాచారంతో మీడియా సమావేశం నిర్వహిస్తానని స్పష్టం చేశారు. పోలీసుల సంక్షేమంపై దృష్టి పెట్టామని అన్నారు. పోలీస్ అంటే భయం కాదు, భద్రత అని భరోసా రావాలన్నారు. తమ ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని తెలిపారు. మహిళా భద్రత మీద మరింత పటిష్టంగా పని చేయాలని సూచించారు. తిరిగి మళ్లీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తెలుగులో శ్రీలీల దూకుడు

తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. ÷తాజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హోయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.





## రాయన్‌లో ఆకట్టుకున్న ధనుష్: మహేశ్ బాబు

ధనుష్ హీరోగా సందీప్ కిషన్, విజయ్ కాళిదాసు, దుషారా విజయన్, ఆపర్ణ బాలమురళి ప్రధాన పాత్రదారులుగా నటించిగా ఇటీవల థియేటర్లలో విడుదలై కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిత్రం 'రాయన్' విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతున్నది. ఈ చిత్రాన్ని కథానాయకుడు ధనుష్ స్వయంగా రచన చేసి దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల నుంచే కాకుండా తెలుగు, తమిళ సినీ సెలబ్రిటీల నుంచి కూడా ఊహించని విధంగా రెస్పాన్స్ వస్తోంది. సినిమాను పొగుడుతూ తమ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టులు పెడుతున్నారు.. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఈ రాయన్ సినిమాను తిలకించి మూవీ గురించి తన అభిప్రాయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. రాయన్ సినిమా అసాంతం ధనుష్ తన నటనతో ఆకట్టుకున్నాడని అంతేగాక బ్రిలియంట్‌గా డైరెక్ట్ చేశాడని ప్రకాశ్ రాజ్, సందీప్ కిషన్, ఎస్జే సూర్య ఇతర నటీనటులు అదర్భుతంగా నటించారని, మ్యాస్ట్రో రెహమాన్ సంగీతం ఎలక్ట్రిఫైయింగ్ ఉందని ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ చిత్రంపై పొగడ్తల వర్షం కురిపించారు. ÷ఖనికి ధనుష్ స్పందిస్తూ మీరు మా రాయన్ సినిమాను చూడడం ప్రశంసించడం హృదయాలను తట్టింది, మా టీమ్ అంతా థ్రిల్ ఫీలయ్యామని అన్నారు. ఎస్జే సూర్య మీ ట్వీట్ మాకు ఎంతో సపోర్టింగ్ ఉంది లవ్లీ ట్వీట్ లవ్ యూ బాబు గారు అంటూ రీ ట్వీట్ చేయగా సందీప్ కిషన్ , అపర్ణ బాల మురళిలు కృతజ్ఞతలు తెలిపారు.

## తంగలాన్ చిత్రీకరణలో చర్మ సమస్యలు

అనుభవనాలను వివరించిన మాళవిక

పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' చిత్రంలో నటించడం వల్ల చర్మ వ్యాధుల బారిన పడినట్టు మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ తెలిపారు. బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా.. దర్శకుడు పా.రంజిత్ కు చెందిన నీలం ప్రొడక్షన్‌తో కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో తెరకెక్కించారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ బంగారు గనుల్లో పనిచేసే తమిళ కూలీల ఇతివృత్తంతో పీరియాడికల్ మూవీగా దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన అనుభవాలను మాళవిక మోహనన్ తాజాగా వివరించారు. 'ఈ మూవీలో వైవిధ్యభరితమైన పాత్రలో నటించాను. వేషధారణ కూడా అలాగే ఉంటుంది. ప్రతి రోజూ మేకప్ వేసుకునేందుకు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేది. ఎర్రటి ఎండల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే నేత్ర సమస్యలతో పాటు చర్మవ్యాధులతో ఇబ్బంది పడ్డాను. దీనికి కారణం.. మండిపోయే ఎండలు. పాత్ర కోసం వాడిన దుస్తులు. వేసిన మేకప్. దాదాపు ఐదారు మంది స్కిన్ స్పెషలిస్టుల (వైద్యులు)ను సంప్రదించాల్సి వచ్చింది' అంటూ మాళవిక మోహనన్ ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com